వైభవంగా గణనాథుడి నిమజ్జనం

నవరాత్రుల పాటు పూజలందుకున్న గణపయ్య.. నిమజ్జనానికి బుధవారం తరలివెళ్లాడు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో భక్తులు డప్పు చప్పుళ్లు, నృత్యాల మధ్య గణేశుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. తొలుత మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

\- సాక్షి నెట్‌వర్క్


గణనాథుడి ఊరేగింపులో సంబరాలు జరుపుకుంటున్న భక్తులు


నృత్యాలు చేస్తున్న మహిళలు


వినాయక విగ్రహ శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న యువతులు


మడికొండ మెట్టు రామన్నకాలనీలో వినాయకుడి మండపం వద్ద భక్తులు


హసన్‌పర్తి ఎల్లాపూర్‌లోని ఆర్బిట్ స్కూల్ వద్ద..


గణేశుడి శోభాయాత్రను తిలకించేందుకు హనుమకొండ చౌరస్తా వద్ద గుమిగూడిన భక్తులు


హసన్‌పర్తి: గణనాథులతో ఎమ్మెల్యే అరూరి రమేష్, తదితరులు


నిమజ్జనంలో నృత్యం చేస్తున్న వరంగల్ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సిబ్బంది


శివనగర్‌లో మంగళ హారతులతో వీడ్కోలు పలుకుతున్న ఆర్యవైశ్య మహిళలు


మెట్టుగుట్టపై మట్టి గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న ఆలయ సిబ్బంది


చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద విగ్రహంతో చిన్నారులు


రాంపూర్‌లో..


గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు


నగరంలో వినాయక ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న ఉత్సవ సమితి సభ్యులు


గణపతి శోభాయాత్రలో పాల్గొన్న జనం


చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది


పడమరకోటలో మాల అగర్త చెరువు వద్ద ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు


హసన్‌పర్తి: గణపతి విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు


కొత్తవాడలో వినాయకుడి శోభాయాత్రను ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్


పడమరకోట మాల అగర్త చెరువు వద్ద విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న చిన్నారులు


కాశిబుగ్గలో కారుపై లింగాకారంలో ఉన్న విగ్రహం

క్లుప్తంగా

మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



హన్మకొండ: కేరళ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తున్నట్లుగా ఇక్కడి కార్మికులకు రోజుకు రూ.600 చొప్పున ఇవ్వాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద మధ్యాహ్న భోజన వర్కర్లు చేస్తున్న నిరాహార దీక్ష బుధవారానికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.3 వేలు చెల్లిస్తామని సీఎం కేసీఆర్ చెప్పిన హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి, ఉపాధ్యక్షురాలు గడ్డం లలిత, నైనాల విజయ, కవిత, రమ, అయిలయ్య, జంగం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు కనీస వేతనాలు అందజేయాలి



కాజీపేట అర్బన్: ఆశ కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, వేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు. కాజీపేట మండలం రాంపేటలోని పీహెచ్‌సీలో బుధవారం ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలకు సీఐటీయూ తరఫున మద్దతు పలికి వారు మాట్లాడారు. కార్యకర్తలకు నెలకు రూ.18వేల చొప్పున అందజేయాలని సూచించారు. పీఎఫ్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత, హెల్త్‌కార్డు, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించే వరకు పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు చెన్నబోయిన శ్రీవాణి, సింగారపు రజిత, కోమల, స్వరూప, రాధ, లత తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అవగాహన



నయీంనగర్: స్వచ్ఛతాహీ సేవలో భాగంగా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, మాస్టర్‌జీ హై స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛత, తడి, పొడి చెత్త ఎలా వేరు చేయడం అనే పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిత, రాధిక, ఏఓ చతుర్వాల్ సింగ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్, ఐటీసీ ప్రతినిధి పవన్, జవాన్ దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలే సీపీఐ ధ్యేయం



మడికొండ: ప్రజా పోరాటాలే సీపీఐ ధ్యేయం అని పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో పార్టీ మండల సమితి సమావేశాన్ని మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రె భిక్షపతి మాట్లాడుతూ సమ సమాజ స్థాపన, అన్ని వర్గాల శ్రేయస్సు కోసం , దేశ స్వాతంత్ర్యంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సీపీఐ ప్రముఖ పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వెట్టిచాకిరి నుంచి ప్రజల విముక్తి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పార్టీ పంచిందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మాలోతు శంకర్, రాసమల్ల దీన, బొట్టు భిక్షపతి, మునిగాల స్వామి, సుమన్, రజిత, లక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

హన్మకొండ: హనుమకొండ 4వ డివిజన్‌లోని పెద్దమ్మగడ్డలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీమా వినయ్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తుక్కుగూడ సభలో కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తోట పవన్, తొటం చందు, వడ్డెపెల్లి రమేష్, అనిల్, పల్లె కిరణ్, సదరం సురేష్, శ్రీను, ఇనుముల అజయ్, వెంకట్, అర్జున్, రమేష్, రాజు, బబ్బులు, సాయి, ఐలన్న, మల్లేష్, రవి, గౌతమ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

108 రకాల నైవేద్యాలు



హన్మకొండ: హనుమకొండ 9వ డివిజన్ పరిధిలోని న్యూరాయపురలో జైశ్రీరాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతికి 108 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించి పూజలు నిర్వహించారు. బుధవారం చివరి రోజు కావడంతో ప్రత్యేక హోమం నిర్వహించారు.

వినాయక లడ్డూల వేలం

కాశిబుగ్గ: నవరాత్రులు పూజలందుకున్న గణేశుడి చేతిలోని లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఈమేరకు కాశిబుగ్గలో పలువురు భక్తులు బుధవారం సాయంత్రం పోటీ పడగా దయ్యాల ప్రభాకర్ దంపతులు రూ.56,666 సొంతం చేసుకున్నారు. అలాగే కాశిబుగ్గ వర్తక సంఘం గణపతి లడ్డూను గుల్లపల్లి కుమార్ (బాంబుల కుమార్) రూ.50 వేలకు దక్కించుకున్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు



ఖిలా వరంగల్: పడమర కోట మాలఅగర్త చెరువు వద్ద విఘ్నేశ్వరుడి నిమజ్జనానికి వచ్చే భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర వైద్యుడు డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది సిద్ధమయ్యారు.

ముస్లింల అన్నదానం



హసన్‌పర్తి: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన షాహీన్ - అన్వర్, అఫ్రోజ్ - ఫిరోజ్ కుటుంబ సభ్యులు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఫ్రెండ్స్ యూత్ గజానన భక్తమండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మామునూరు: వరంగల్ హంటర్‌రోడ్డులోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేశుడిని బుధవారం ప్రత్యేకంగా అలంకరించారు. ముఖ్యఅతిథిగా తాళ్ల పద్మావతి విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్లు తాళ్ల వరుణ్, వైష్ణవి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

రాజ్యాధికారానికి సిద్ధం కావాలి



హన్మకొండ: రాజ్యాధికారం కోసం బీసీలు యుద్ధానికి సిద్ధం కావాలని బీసీ ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజమొగిళి పిలుపునిచ్చారు. హనుమకొండ సమ్మయ్యనగర్‌లో బీసీ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో బీసీలను మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రెండు, మూడు అగ్రకులాలు మాత్రమే ఆధిపత్యం చెలాయిస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తూ అధికారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని సంపదను దోచుకుంటున్నాయని ఆరోపించారు. బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించకుండా చట్ట సభల్లోకి ప్రవేశించకుండా అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో బీసీ, బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్, అయా సంఘాల నాయకులు సీహెచ్.ఆదిత్య, రవితేజ, చిలువేరు రాంచందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతకు భగవద్గీత దోహదం

హన్మకొండ: సమాజంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు భగవద్గీత పుస్తకాలు దోహదపడుతాయని సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్ రెడ్డి అన్నారు. హనుమకొండ ఆదర్శ కాలనీలో బుధవారం జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో మండపం వద్ద భక్తులకు భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, విగ్రహ దాత తొటం నరసింహస్వామి, వనజ దంపతులు, ఆదర్శ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొండపాటి వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, ఆదర్శ గజానన మండలి సభ్యులు సుందర్‌రావు, కుమారస్వామి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రామిరెడ్డి, పొన్నం శ్రీను, పైడిపాల రమేష్, చంద్రమౌళి, కిశోర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పత్రికలకే పరిమితం



హన్మకొండ: గణపతి నిమజ్జనానికి సర్వం సిద్ధం, పకడ్బందీ ఏర్పాట్లు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయని 10వ డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండ లక్ష్మీపురంలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి రూ.1.75 కోట్లు కేటాయించినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నగరంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని విమర్శించారు. విగ్రహాల నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటలను శుభ్రం చేయాలని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ 10వ డివిజన్ అధ్యక్షుడు కుమార్‌యాదవ్, మంద రాకేష్, కిరణ్, అజయ్ పాల్గొన్నారు.

పూలు, పండ్ల మొక్కల పంపిణీ

ఖిలా వరంగల్: హరితహారంలో భాగంగా వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేటలోని స్వశక్త భవనంలో బల్దియా అధికారుల ఆధ్వర్యంలో ప్రజలకు పూలు, పండ్ల మొక్కలను బుధవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ గుండు చందన హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండు పూర్ణచందర్, శివకుమార్, సీఓ ప్రవీణ్, దామెరకొండ కరుణాకర్, బోయినపెల్లి సూర్యకళ, ఆర్పీలు మాడిశెట్టి కవిత, శ్రీకళ, సురేఖ, రమ, భార్గవి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కేయూలో కాంట్రాక్టు లెక్చరర్ల ధర్నా



కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలో కొంతమంది కాంట్రాక్టు లెక్చరర్లు బుధవారం విధులు బహిష్కరించారు. అనంతరం కేయూ రెండో గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్, అసోసియేషన్ నాయకులు ఆర్‌డీ.ప్రసాద్, మధుకర్‌రావు, వీణ, దయాకర్, సంతోష్, కుమారస్వామి, యశ్వంత్, రాజన్‌బాబు, జేత్య, విజయ్‌కుమార్, ప్రసన్నరాణి, స్వప్న, లక్ష్మి, సౌజన్య భాగ్య, వాణి, వందన, రుమానా, ఫాతిమా, శైలజ సలోని తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన నిరాహార దీక్షలు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపక సంఘం (కుక్టా) జేఏసీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో అధ్యాపకులు డాక్టర్ కర్రె సదాశివ్, డాక్టర్ పుల్ల రమేష్, డాక్టర్ మంతిని శంకర్, డాక్టర్ సురేష్, కేయూ హాస్టళ్ల డైరెక్టర్, జువాలజీ విభాగం ప్రొఫెసర్, వెంకయ్యసందర్శించి మాట్లాడారు. అధ్యాపకులకు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ అరూరి సూర్యం నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి


వరంగల్ కొత్తవాడ జంక్షన్ వద్ద లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మేయర్ సుధారాణి, తదితరులు


బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు


కేయూ జర్నలిజం విభాగంలో లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న సంగని మల్లేశ్వర్, తదితరులు


హనుమకొండ హనుమాన్‌నగర్ -1లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


గోపాలస్వామి గుడి జంక్షన్‌లో బీజేపీ నాయకుడు సతీష్‌బాబు, నాయకులు


కాశిబుగ్గలో నివాళులర్పిస్తున్న కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సమితి సభ్యులు

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నగర వ్యాప్తంగా ప్రజలు బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశలో బాపూజీ పోరాటం నేటి తరానికి ఆదర్శమని సూచించారు. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామిక వాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్

రూ.10.46 కోట్ల పనులకు శంకుస్థాపన

హసన్‌పర్తి: 55వ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో సుమారు రూ.10.46 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం శంకుస్థాపనలు చేశారు. కోమటిపల్లి, గోపాలపురం కల్లు మండవ, బ్యాంక్‌కాలనీ, సత్యసాయి కాలనీ, భీమారం, రామారం, సదానంద కాలనీల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. డివిజన్‌లోని పలు కులసంఘాలు ఎమ్మెల్యే రమేష్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ సిరంగి సునీల్, మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్, మణీంధర్ నాథ్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, దేవస్థాన చైర్మన్ చింత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమేష్

‘శ్వేతార్క’లో చీఫ్ విప్ పూజలు



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీఫ్ విప్‌కు ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి చిత్రపటంతో పాటు శేషవస్త్రాలను అందించి ఆశీర్వచనం అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)